సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 28 ఫిబ్రవరి 2024 : పేజీలు 9

# మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం

## అభివృద్ధే ప్రధాన లక్ష్యం : శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

### చేవెళ్ల భారీ బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసేందుకు సర్కారు ముందుకెళ్తోందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ క్రమంలో మరో రెండు పథకాలకు మంగళవారం శ్రీకారం చుట్టనున్నారని అన్నారు.మరో రెండు గ్యారంటీలను ప్రభుత్వం మంగళవారం ప్రారంభించనుందని తెలిపారు. ఈ మేరకు చేవెళ్ల ఫర్హా కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయనున్న శుభ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలిం గంపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాలు ఎక్కువగా మిగతా 2లో

## నిజాంపేట్ మున్సిపల్

# బడ్జెట్ ఆమోదం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరే షన్ కార్యాలయం సమావేశం హాల్ లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ రామ కృష్ణారా వు, ప్రజాప్ర తిని దులు, అధికా రులతో కలిసి మంగళవారం బడ్జెట్ సమావేశం 2024- 25, సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సర అంచనా బడ్జెట్, 2023-24 సంవత్సర సవంఐ బడ్జెట్ ను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2024-2025 బడ్జెట్ అంచనా 111.50 కోట్లు, దీనిలో భాగంగా పురపాలక సంఘం ఆదాయం నుండి జీతాలు, పొరుగుసేవల ఉద్యోగుల జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కరెంట్ బిల్లులు, ఋణ వాయిదాల చెల్లింపులు, 10 శాతం నిధులను (పురపాలక సంఘం సొంత ఆదాయ వనరులు, పట్టణ ప్రగతి నిధులు, 15వ (యునైటెడ్) నిధులు ఆర్థిక సంఘం నిధుల నుండి) హరితహారం గ్రీన్ బడ్జెట్ పనులకు 10 కోట్ల, 71లక్షల, 25 వేలు కేటాయించడం జరిగింది. 1/3 వ వంతు బడ్జెట్ కొత్తగా విలీనమైన ప్రాంతాలలో క్లిష్టమైన మౌలిక సదుపాయాల అవసరాలు, మిగతా 2లో

## భారత్ పురోగమనం దిశలో

# పయనిస్తుంది

### బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశం పురోగమన దిశలో పయనిస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లిలోని గ్రాండ్ సితార హోటల్లో బ్రాహ్మణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృాఎద్ధి ఫలాలు అందరికీ అందితే పేదరికానికి ఆస్కారం ఉండదన్నారు. ఆ ప్రక్రియ వేగం పుంజుకుందన్నారు. పేదరిక నిర్మూలనకు బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా శంకర్ శర్మ, రాజేశ్వర్ శర్మ మాట్లాడుతూ ధర్మ సంరక్షణ చేయాలన్నారు. హిందూ ధర్మం లేకుంటే సెక్యులరిజం లేదన్నారు. చేవెళ్ల నియోజక వర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. మంత్రి పదవి కూడా పొందాలన్నారు. పేదల పక్షపాతిగా ఉండాలన్నారు.

# బుల్లెట్ బైకు దొంగల బతుకు జైలు పాలు

- దొంగిలించిన బైకుల మీదనే దర్జాగా తిరుగుతున్న దుండగులు.
- జంట నగరాల్లో దొంగతనాలు, ఎంజీబీఎస్‌లో పార్కింగ్.
- బుల్లెట్ బైక్ దొంగతనాలు అంటే తెగ మోజు
- ఏపీ నుంచి వచ్చి రాత్రిళ్ళు లాడ్జిలలో మకాం
- రూ.8 లక్షల విలువ చేసే 5 బైకుల రికవరీ
- కాచిగూడ చౌరస్తాలో పోలీసులకు దొరికిన బైకు దొంగలు.
- ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, ఇన్స్‌పెక్టర్ ముత్తు వెల్లడి





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బుల్లెట్ బైక్ లు అంటే తమకు ఉన్న మోజుతో... జంట నగరాలలో రాత్రిళ్ళు బైక్ దొంగతనాలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లాకు చెందిన దొంగలను సుల్తాన్ బజార్ కు చెందిన లా మరియు క్రైమ్ పోలీసులు మంగళవారం పట్టుకొని రూ.8 లక్షల విలువచేసే 5 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం... సుల్తాన్ బజార్ ఎస్సై నరేష్ మరియు క్రైమ్ పోలీసులు , ఏసిపి సూచనల మేరకు కాచిగూడ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ మార్గంలో దొంగిలించిన రెండు బుల్లెట్ బైక్ ల మీద గంజి రామాంజనేయులు (21),గోగుల గోపాలకృాఎష్ణ(20), షేక్ కాసినపల్లి బాషా(24)లు అనుమానంగా వెళ్తుండడాన్ని గమనించారు. వారి బైకులను ఆపి విచారించగా, పోలీసులు ఊహించింది నిజమైంది. తాము సుల్తాన్ బజార్ స్టేషన్ పరిధిలో ఒకటి, గోపాలపురం పిఎస్ పరిధిలో మరొకటి, అఫ్జల్గంజ్ పరిధిలో ఒకటి, సూర్యాపేట పిఎస్ పరిధిలోని చింతలపాలెం లో ఒకటి , సూర్యాపేట టూ టౌన్ స్టేషన్ పరిధిలో మరొకటి బైకులను దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నారు. ఇందులో 4 బుల్లెట్ బైక్ లు, మరొకటి హీరో మోటార్ బైకులు గా గుర్తించారు. మొత్తం రూ.8 లక్షల విలువచేసే 5 బైకులను స్వాధీనం చేసుకొని, వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులను నమోదు చేసి, మరింత లోతుగా విచారణ చేస్తున్నామని అన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ లోని పలనాడు మిగతా 2లో

## లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 ఏ రీజియన్ వి మీట్‌లో ఘనంగా అవార్డు ప్రదానోత్సవం





సనత్‌నగర్, మేజర్‌న్యూస్: లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఏ రీజియన్ మీటింగ్ ఆదివారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో రీజియన్ చైర్ పర్సన్ లైన్ రోణంకి జగన్నాథం పిఎమ్‌జెఎఫ్, లయన్స్ వుణ్యవతి లయన్స్ సభ్యులు అందరితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కానిస్టిట్యూషనల్ ఏరియా లీడర్ లయన్స్ సునీల్ కుమార్,స్పెషల్ గెస్ట్ సినీ యాక్టర్ ప్రదీప్ కొండపర్తి , లయన్స్ డి. కోటేశ్వరరావు పీఎంజేఎఫ్, లయన్స్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి పిఎంజెఎఫ్ పాల్గొన్నారు ముందుగా లైన్ ప్రెసిడెంట్లు ఫాస్ట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన గావించారు అనంతరం ఒక్కొక్క టీమ్‌ను సాదరంగా స్వాగతిస్తూ రీజియన్ చైర్ పర్సన్ లైన్స్ జగన్నాథం వారితో కరచాలనం చేసి వారికి శాలువాలతో సన్మానించి క్లబ్ అవార్డ్స్, స్పాట్ అవార్డ్స్, రీజియన్ అవార్డ్స్, అవార్డులను ప్రధానం చేశారు వచ్చిన ముఖ్య అతిథులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ అంటేనే ఒక కుటుంబమని తోటి మిత్రులు ముందు ముందు ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు, లయన్స్ ఇంటర్నేషనల్ 320 మీటింగ్ ప్రోగ్రామ్‌లో అపూర్వ గౌరవం దక్కించుకున్నారు. అభయ బంజారా క్లబ్ వాళ్ళు ఈ సందర్భంగా లయన్స్ డాక్టర్ సింగం శ్రీనివాసరావు మాట్లాడుతూ 365 రోజుల్లో 255 ప్రోగ్రామ్‌లు చేసిన టీం ఒక అభయ బంజారా క్లబ్ అని లయన్స్ క్లబ్ తరఫునుంచి ఎన్నో కార్యక్రమాలతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని లయన్స్ క్లబ్ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని మాగ్నిస్ డయాగ్నస్టిక్ సెంటర్ నుంచి ఉచిత మెడికల్ క్యాంపులో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా వేయికి పైనే చేశామని ముందు ముందు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేస్తామని లైన్స్ క్లబ్ తరఫునుంచి మాకు ఇంత చక్కటి గౌరవం దక్కినందుకు రీజియన్ చైర్ పర్సన్ లయన్స్ జగన్నాథం, లయన్స్ వుణ్యవతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో రీజియన్ టీం లయన్స్ నాగరాజారావు, లయన్స్ గోపాలకృష్ణ, లయన్స్ ఉమా శంకర్ రెడ్డి, లయన్స్ రామ్మోహన్ కోట్ల, లయన్స్ సుబ్బారావు, లయన్స్ నాగరాజు, లయన్స్ సత్యనారాయణ , లయన్స్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి ,ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్స్ ఎం ప్రేమ కుమార్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్స్ డాక్టర్ బండారు ప్రభాకర్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ , ఫాస్ట్ వైస్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర , లయన్స్ ఎంకే కొట్నేస్, యోగా గురు లయన్స్ కోటేశ్వరరావు, లయన్స్ దాసరి మురళీకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో నోటీస్ బోర్డ్ మాయం

## పట్టించుకోని మండల అధికారులు





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో అంజయ్య నగర్ జయశంకర్ నగర్ లో భూ బకాసురులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు అండదండలతో కబ్జాకు పాల్పడుతున్నారని చెబుతున్నారు 15 రోజుల క్రితం ఆ స్థలంలో గవర్నమెంట్ కు చెందిన భూమి అని స్థానిక ఎమ్మార్వో కానీ కొంతమంది ఇది మా భూమి అంటూ ఎమ్మార్వో పెట్టినటువంటి బోర్డును తొలగించడం జరిగింది ఇట్లాంటి కబ్జాకోరుల స్థానికులు డిమాండ్ చేస్తున్నారు వీరి వెనకాల ఉన్నటువంటి స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హస్తము ఉందంటూ ఆరోపిస్తున్నారు అలాగే అంజయ్య నగర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సత్కరించిన ప్రముఖ సంఘ సేవకుడు సంపత్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జర్నలిస్టులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా పాటుపడతానని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రముఖ సంఘ సేవకుడు సంపత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా సంపత్‌కుమార్‌కల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనమీద ఉంచిన బాధ్యతను పూర్తిగా నేరవే సేందుకు తనవంతు కృషి చేస్తానని,జర్నలిస్టుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని,వాటి పరిష్కారంకోసం అహర్నిశలు పాటుపడతానని చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు.



రాంనగర్, మేజర్ న్యూస్: చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గాన సభ ప్రాంగణం లో మంగళవారం ఉదయం జరిగిన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నా టీజేఎస్ అధ్యక్షుడు ఆచార్య కోదండరాం.సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బోల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు ఆచార్య కోదండరాంకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్, కృష్ణ, కట్టెల నర్సింగ్ రావు,రవి, గణేష్, ప్రవీణ్, శ్యాం, శ్రీధర్ లతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కు చెందిన బి ఆర్ఎస్ నాయకుడు హాజీ పాషా, మరియు పదిమంది బి ఆర్ఎస్ మైనారిటీ మహిళలు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు . ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఎండి జమీర్, ఎండి అబ్దుల్లా, వాహిద్ జనరల్ సెక్రెటరీ, నజీర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం



**మొదటి పేజి తరువాయి :**

మహిళల గురించే ఉన్నాయని,ఈ సభకు మహిళలను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.ఎన్నికల్లో బీజేపీతోనే మనకు పోటీ ఉంటుందని,ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మన జిల్లాలో అడ్రెస్ ఉండదని అన్నారు.బీఆర్ఎస్ ఉన్న నాయకులు,కార్యకర్తలు కాంగ్రెసులోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్

# బడ్జెట్ ఆమోదం

**మొదటి పేజి తరువాయి :**

అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, బలహీన వర్గాల, మైనార్టీలు, మురికివాడల్లో నివసించే ప్రాంతాలకు, 13 కోట్ల, 29 లక్షల, 58 వేలు కేటాయించడం జరిగింది. బడ్జెట్ కేటాంపులు 2024-25 శాతాల వారీగా వివరములు జీతం ఖర్చులు 14శాతం, పారిశుధ్యం ఖర్చులు 9శాతం, సీసీ ఛార్జీలు 2శాతం, రుణం తిరిగి చెల్లింపులు 4శాతం, గ్రీన్ బడ్జెట్ 10శాతం, ఇతర నిర్వహణలకు 22శాతం, బడ్జెట్ 1/3వ వంతు బ్యాలెన్స్ 13శాతం, ప్రజా సౌకర్యాలు 5శాతం, వార్డుల వారీగా పనులు 21శాతం, మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి పలు అంశాలను ప్రస్తావించడం జరిగింది. దీనిలో భాగంగా రోడ్లు, డ్రైనేజ్, యూజీడీ, పార్క్ లు, మంజీర వాటర్ లైన్స్, సీసీ ప్యాచ్ వర్క్స్, డంప్ యార్డ్, అన్నపూర్ణ పథకం, వీధి దీపాలు, లేక్ డెవలప్మెంట్స్, పబ్లిక్ టాయిలెట్స్,కల్వర్టు, వంటి పలు అంశాలను తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఇంజనీరింగ్, పరిపాలన, పట్టణ ప్రణాళిక, హార్టికల్చర్, పారిశుధ్యం, ఆరోగ్య పారిశుధ్యం వంటి విభాగాలకు సంబంధించి ప్రతిపాదనలు, అదే విధంగా కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు, కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పనులు, కాలనీలు, బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి పలు అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, రెవిన్యూ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ బైకు దొంగల బతుకు జైలు పాలు

**మొదటి పేజి తరువాయి :** ప్రాంతం నుంచి బస్సులో ఎంజీబీఎస్ బస్ స్టేషన్ కు వచ్చి, ఆ ప్రాంతంలోని లాడ్జిలలో రాత్రుళ్ళు మకాం వేస్తారు. ఆ తరువాత జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో కేవలం బుల్లెట్ బైకులను మాత్రమే చోరీలు చేస్తారు. వీటిని ఎంజీబీఎస్ బస్టాండ్ పరిధిలో పార్కు చేసి, అనంతరం ఈ బైకులను అమ్మేందుకు సిద్ధపడుతుంటారని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మంగళవారం సూర్యాపేటలో దొంగిలించిన ఒక బుల్లెట్, మరో హీరో మోటర్ బైక్ ను అమ్మేందుకు కోటీ వస్తుండగా, సుల్తాన్ బజార్ పోలీసులకు పట్టుబడినట్లు ఏసిపి శంకర్ విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి అనుమతితో వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ డిపార్ట్మెంట్ ఎస్సై లు, కానిస్టేబుల్స్, పోలీసులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నవకవనం 'గుండెతడి'

ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్‌న్యూస్ః గురుబ్రహ్మ,సహస్ర కవిమిత్ర -వల్లాల(సుంచు) విజయలక్ష్మి డబుల్ పీజీ చేసారు.ప్రభుత్వఉన్నత పాఠశాల భువనగిరిలోసోషల్ టీచర్(స్కూల్ అసిస్టెంట్)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.2020లో తొలికవితాసంపుటి అక్షరచిత్రాలు వెలువరించారు. గుండెతడి(2022)-తాజా కవిత్వం. ఈపుస్తకంలో 69 వచన కవితలు ఉన్నాయి.నీజీవితానికి ఉదయం నేనన్నావు. 'అమ్మా!'నా జీవితాంతం ఈ హృదయంలో నీ వుంటావమ్మా!(పే15).అమ్మపై ప్రేమను తొలికవితలోగుమ్మరించారు కవయిత్రి. జగన్నాంత మార్చి తన వశంచేసుకున్న కొత్త ప్రతినాయకి 'కరోనా'(పేజీ26)తో కొత్తదనం ఉంది. ప్రభుత్వ బడులే భద్రతాంశాలకు భరోసాలు .భద్రత నిచ్చే స్వేచ్ఛతోనే వర్ధిలుల భావితరాలు (పే38) అంటూ ప్రభుత్వ పాఠశాలలోఉన్న సౌకర్యాలను ,ఉత్తమ బోధనను టీచర్‌గా తన బాధ్యతగా వివరించారు.తొలి ఒడి అమ్మ అయితే తొలి గుడి స్కూలే అనడం సంతోషంగాఉంది. నేనే చినుకునైతే...జగాన్నిచల్లగా మార్చి సంబంపడతాం..జనాన్నిజీవింపచేస్తూ మురిసి పోతుంది కవయిత్రి(పే48).నీపై అంతులేని అవ్యక్త ఆరాధన. నా స్వరవీణనుండి చిన్న ఆలాపన(పేజీ68)..అంటూ ప్రేమను అక్షరీకరించారు కవయిత్రి.దేశానికి వెన్నెముకవు నువ్వు భూమిపుత్రా..నా'పెన్నె'ముకతో నీకు సంఘీభావం తెలుపుతా..అంటూరైతన్న పై కవయిత్రి తన సంఘీభావాన్నిచాటారు.ఈ అంతర్ముఖ ఎదకు ఆపద్బాంధవీ ..కవిత్వమని చెబుతూ ఓ కవనమా మాయనిది నా మధురప్రేమ..నీ కన్న జీవితాంత హితులెవ్వరు సాహిత్యమా!..అంటూసాహిత్యంపై కవయిత్రి తన ప్రేమను చాటుకున్నారు.మరి అంత ప్రేమ ఉంటేగాని ఇలా కవిత్వం ఉబికిరాదుగా!జీవం ఉన్నకవిత్వం రాస్తున్న వల్లాల విజయలక్ష్మికి అభినందనలు ..!!



## ఎల్బీనగర్ ఎసిపి కృష్ణయ్యకు కుట్ల నర్సింహ్మా యాదవ్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ జోన్ నూతన ఎసిపిగా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్యకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుట్ల నర్సింహ్మా యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎసిపిని కలిసిన కుట్ల పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

## మాజీ మంత్రి చిన్నారెడ్డిని సత్కరించిన టి.పి.సి.సి.కార్యదర్శి జమాల్‌పూర్ బందూలాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్‌గా మాజీ మంత్రి జి. చిన్నారెడ్డిని నియమితులు చేయడంపట్ల టి.పి.సి.సి. కార్యదర్శి జమాల్‌పూర్ బందూలాల్ మంగళవారం ప్రత్యేకంగా ఆయననుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం జమాల్‌పూర్ బందూలాల్ మాట్లాడుతూ మాజీ మంత్రి జి. చిన్నారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో సేవలు అందించారని,కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ నేతగా ఎంతో పేరు ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జి. చిన్నారెడ్డి సేవలను గుర్తించి, ఆయనను తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్‌గా నియమించడం ఎంతో ప్రశంసనీయమన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,191 ఎన్టీఆర్ నగర్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తమ అభిమాన నాయకురాలు కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## వి.హెచ్.పి తెలంగాణ నూతన అధ్యక్షులుగా భోజనపల్లి నర్సింహ్మామూర్తి భాగ్యనగర్ క్షేత్ర సంఘటనా మంత్రిగా గుమ్మళ్ల సత్యం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిశ్వ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అద్యక్షులుగా భోజనపల్లి నర్సింహ్మామూర్తి, భాగ్యనగర్ క్షేత్ర సంఘటనా మంత్రిగా గుమ్మళ్ల సత్యం నియమితులయ్యారు అయోధ్యలో గత మూడు రోజులుగా జరుగుతున్న విహె చ్‌పి కేంద్రీయ సమావేశాలలో మంగళవారం జాతీయ స్థాయిలో, వివిధ రాష్ట్ర కమిటీలలో మార్పులు చేస్తు కొత్త నియామకాలను జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్ ప్రకటించారని విహెచ్‌పి తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి డాక్టర్ రావినూతుల శశిధర్ తెలిపారు. చిన్ననాటి నుండి ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తగా పని చేసిన నర్సింహ్మామూర్తి వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం విహెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్న నర్సింహ్మామూర్తి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులయ్యారని తెలిపారు. గుమ్మళ్ల సత్యం విహెచ్‌పి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారని, వారిని భాగ్యనగర్ క్షేత్ర సంఘటనా మంత్రిగా నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర శాఖ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డా. రావినూతుల తెలిపారు.

## "సూర్య" దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన పలువురు నగర ఏసిపిలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం నగరానికి చెందిన ఏ.సి.పి.లు కె.ఎం. కిరణ్‌కుమార్, ఎస్. రాంచంద్రారెడ్డి, టి.ఎస్.ఉమా మహేశ్వర్,వేవా చీఫ్ అడ్వయిజర్ మారోజు సుదర్శ నాచారి, శాంతి కృష్ణ సేనా సమితి వ్యవస్థా పకులు వంగాల శాంతికృష్ణ, సూర్య దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ గోగికార్ శ్రీనివాస్‌జీలుకల్సి సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్క రించారు.

## ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన డా. శాంతికృష్ణను సత్కరించిన నగర పోలీస్ విభాగం ఏ.సి.పి.లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ జానపద రంగంనుంచి బతుకమ్మ తల్లి మహా బృందం నృత్యం ద్వారా ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌ను సాధించిన వంగాల శాంతికృష్ణను మంగళవారం నగర పోలీస్ విభాగానికి చెందిన ఏ.సి.పి.లు. కె.ఎం. కిరణ్‌కుమార్, ఎస్.రాంచంద్రారెడ్డి,చిలుకూరి వేంకటేశ్వర్లు,వేమా చీఫ్ అడ్వయిజర్ మారోజు సుదర్శనాచారిలు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ జానపద రంగం సంస్కృతి,సంప్రదాయాలను దేశ,విదేశాల్లో తమ బృందంద్వారా ఎంతో అద్భుతంగా ప్రదర్శింపజేసి, తెలంగాణ రాష్ట్ర పేరు,ప్రతిష్టలను నిలబెట్టడంలో వంగాల శాంతికృష్ణ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
S.O.P. No. 11 of 2024
Between:-
Nallapareddy Venkat Shyamgopal and anr ...Petitioners
AND
Citi Bank, N.A and others ...Respondents
To,
D2. All concerned
Please take notice that the above named Petitioners have filed S.O.P.No.11 of 2024 on the file of the Hon'ble I Senior Civil Judge, City Civil Court, at Hyderabad, for grant of Succession Certificate in favour of Petitioners in the estate of Late Smt. Sudarsanamma. The Hon'ble Court is pleased to post the said SOP to 13.03.2024 for appearance and for filing Counter if any. You may appear in person or through your counsel on the said date at 10:30 am in the said Court, failing which the matter will be decided in your absence.
//By order of the Honourable Court//
M/s **Indus Law Firm**
**V.R.N. Prashanth,**
Advocate, 6-3-533-535, Villa No.7, Pavani Villas, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad -82
9989019530

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR**
O.S.No. 137 OF 2024
BETWEEN:
Alampally Srinivasulu & others ...Plaintiffs
And
1. The Tahsildar/M.R.O, Abdullapur met Mandal, Ranga Reddy District.
2. All Concerned. ...Defendants
To
All concerned
NOTICE
Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Alampally Bharathamma was died intestate on 25.06.2021in respect of the suit schedule propertyi.e All that the piece and parcel of land bearing Plot No.12, (Southern Part), admeasuring 100 Sq.yards or 83.61 Sq.Mtrs ., in Survey No.232, Situated at Kammaguda H/o. Turkayamjal village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under Kammaguda, Grampanchayath, Registration Sub-District, Hyderabad -East and bounded by : North : Plot No.12 (Northern Part), South : Tribunal Employees Colony, East : 20' Wide Road, West : Plot No.13, and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 20.03.2024 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.
// By Order of the court //
**T.BHASKAR REDDY,** Advocate
# Flat No. 103, Plot No.49 & 50,
Blue Ridge Residency, Nagarjuna Nagar Colony, L.B.Nagar,
Hyderabad - 500068, Cell No. 99480 94466

## చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన

# దుండిగల్ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం




దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అద్యక్షతన మంగళవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5445.18 లక్షల అంచనా, ఆదాయంతో రూ.5222.85 లక్షల అంచనా వ్యయంతో, రూ.222.33 లక్షల మిగులుతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్ సమావేశంలో 2024-25 యొక్క బడ్జెట్ ను, 2023-24 యొక్క సవరణ బడ్జెట్ ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించింది. బడ్జెట్ సమావేశం అనంతరం చైర్-పర్సన్ మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ అభివృాఎద్ధికి శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తూ ఉన్నామన్నారు. దుండిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని కౌన్సిల్ సహకారంతో ఎంతో అభివృాఎద్ధి చేశామని మరింత అభివృాఎద్ధి చేయవలసిన అవసరం ఉందని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కౌన్సిల్ సభ్యులతో పాటుగా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ పాలకవర్గం సమిష్టిగా ముందుకు సాగాలని తద్వారా మున్సిపల్ అభివృాఎద్ధితో పాటు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసుకొగలమన్నారు. కౌన్సిల్ లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన 2024-25 యొక్క బడ్జెట్, 2023-24 యొక్క సవరణ బడ్జెట్ పారదర్శకంగా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా, ఎంతో ఆదర్శవంతంగా తయారు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి బడ్జెట్ కు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు కౌన్సిల్ సభ్యులందరికీ కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, పి.హెచ్.సి. డా.నిర్మల, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, జక్కుల క్రిష్ణ యాదవ్, ఆనంద్ కుమార్, రమాదేవి, రాము గౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, బొంగునూరి నవితా శ్రీనివాస్ రెడ్డి, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, నర్సారెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, వనితా బుచ్చిరెడ్డి, ఎంబరి లక్ష్మి ఆంజనేయులు, మాడాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, కొర్ర శంకర్ నాయక్, జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.ప్రవీణ్, ఆర్.వో సునందా, మేనేజర్ నరసింహులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల రికట్‌మెంట్ ప్రక్రియలో సమూల మార్పులు

## - ఎన్‌ఎంఐఎంఎస్ హైదరాబాద్ డైరెక్టర్ సిద్ధార్థ ఘోష్

హైదరాబాద్, మేజర్ న్యూస్: కార్పొరేట్ల రికట్మెంట్ ప్రక్రియ సమూల మార్పులకు గురైందని ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ ఘోష్ తెలిపారు. హైదరాబాద్లోని ఎన్ఎంఐఎంఎస్ క్యాంపస్లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మార్కెట్ వేగంగా అభివృాఎద్ధి చెందుతుందన్నారు. దీంతో ఉన్నత విద్యా సంస్థలు విద్యార్థులు కెరీర్లో విజయం సాధించేందుకు ప్లేస్మెంట్ ట్రెండ్లలోని ప్రధాన మార్పులకు అనుగుణంగా ఉండాలన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 భారతదేశ ఉన్నత విద్యా రంగానికి ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. 2035 నాటికి 50 శాతం స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ప్రకారం అదనంగా 26 మిలియన్ల విద్యార్థులను చేర్చుకోవడం, సిబ్బంది, సాంకేతికత, మెరుగైన పెట్టుబడులు అవసరమన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగు ణంగా విద్యలో నాణ్యతను పెంపొందించడం, పరిశో ధనలు, ఆవిష్కరణలు ప్రోత్సహించడంపై దృాఎష్టి ఉండాలన్నారు. వరల్డ్




ఎకనామిక్ ఫోరమ్ నివేదిక ప్రకారం.. భవిష్యత్ జాబ్ మార్కెట్ గణనీయమైన సాంకేతిక పురోగమనాలకు లోనవుతుందన్నారు. 85 శాతం పైగా సంస్థలు పెద్ద డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తదితర కొత్త సాంకేతికతను స్వీకరించడానికి ప్రాధాన్యతనిస్తు న్నాయని చెప్పారు. డిజిటల్ ప్లాట్ఫారమ్లు, ఈ-కామర్స్ సంస్థాగత కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వరుసగా 86 శాతం, 75 శాతం కంపెనీలు 2027 నాటికి విలీనం చేయాలని యోచిస్తున్నాయని చెప్పారు. సంప్రదాయ శిక్షణా విధానాలపై ప్రయోగాత్మక అనుభవంతో టెక్నాలజీ, ఏఐ సాధనాల్లో నైపుణ్యం కలిగిన అభ్యర్థులను కార్పొరేట్ సంస్థలు ఎక్కువగా వెతుకుతున్నాయని తెలిపారు. ఇంతకుముందు కంపెనీలు తమ అవసరాలకు సరిపోయేలా ఇన్స్టిట్యూట్ల నుంచి తాజా ప్రతిభకు శిక్షణ ఇవ్వడానికి వనరులు, సమయాన్ని పెట్టుబడిగా పెట్టాయన్నారు. ప్లేస్మెంట్ సెల్ అవసరమైన సాంకేతిక, నిర్వాహక నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడంపై దృాఎష్టి పెడుతుందని తెలిపారు. ఫంక్షనల్ డొమైన్లపై ఉన్నతమైన నైపుణ్యాన్ని పెంపొందించడం, వ్యాపార పరిజ్ఞానాన్ని పొందడంతోపాటు, సంక్లిష్ట నిర్ణయం తీసుకోవడానికి అవసరమైన కార్పొరేట్ విలువలు, నైపుణ్యాలను పెంపొందించడంపై ఇన్స్టిట్యూట్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

# చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడండి

## జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : చెరువులను, ప్రభుత్వ భూము లను కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డిని కోరారు. అభివృాఎద్ధి పేరుమీద ఒకవైపు, లేక్ బ్రీజ్, లేక్ వ్యూల పేరుమీద మరోవైపు కార్పోరేట్ సంస్థల కుట్రపూరిత అభివృాఎద్ధి కార్యక్రమాలు చెరువులను అన్యాక్రాంతం చేస్తున్నాయని కసిరెడ్డి భాస్కరరెడ్డి తహసీల్దార్ దృాఎష్టికి తెచ్చారు. అభివృాఎద్ధి పేరుమీద చెరువుల్లో నీరులేకుండా చేయడం వల్ల పరిసర ప్రాంతాల బోర్లు ఎండిపోయి వచ్చే ఎండాకాలంలో నీటి సమస్య తీవ్రమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని జనం కోసం తహసీల్దార్ దృాఎష్టికి తెచ్చారు. చెరువుల్లో జీహెచ్ఎంసీ గుడ్డిగా పర్మీషన్ ఇవ్వడాన్ని నిరోధించాలని జనం కోసం తహసీల్దార్ ను కోరింది. నల్లగండ్ల పెద్ద చెరువు కబ్జాలపై ఆపర్ణ సంస్థపై చర్యలు తీసికొని, చెరువును కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిప్యూటీ కలెక్టర్ కం తహసీల్దార్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ జీవన్ కుమార్, సీఐ బాలరాజ్ ఆధ్వర్యంలో నిఘా పెట్టిన అధికారులు సోమవారం రాత్ర హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న అస్సాం రాష్ట్రానికి చెందిన అవినాష్ను అదుపులోకి తీసుకున్నారు. స్కూటీలో తరలిస్తున్న నాలుగు కేజీల గంజాయిని సీజ్ చేశారు. కాలేజీ యూత్ టార్గెట్గా చేసుకున్న నిందితుడు నెంబర్ వన్ మాల్ అని యువతకు గంజాయి అమ్ముతూ సొమ్ముచేసుకుంటున్నాడు. నిందితుడు అవినాష్ను శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు.

# శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల హాజరైన విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణు గోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, శ్రీ వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తున్నందుకు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తలను, ఆలయ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఠాకూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ వీరేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు నల్ల లింగం గౌడ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యామ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, కన్నా, ఊరడి మల్లికార్జున్, ముద్దాపురం సాయి, తోకల చిరంజీవి, మధు, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎసిపి కృష్ణయ్యకు డా. వసంత రాయలు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నూతన ఎసిపి కృష్ణయ్యకు సామాజిక సేవకులు, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వీరబోగ వసంత రాయలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ పోలీస్స్టేషన్లో ఎసిపిని మర్యాద పూర్వకంగా కలిసిన వసంతరాయలు శుభాకాంక్షలు తెలుపుతు తన సేవా కార్యక్రమాలను వివరించారు. సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమ చేతనైనంతలో సేవలు చేయాలని అలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల మన్ననలు పొందుతున్న డా. వసంతను ఎసిపి అభినందించారు.

# మల్కాజ్‌గిరి ఎంపీ సీటును ఆశిస్తున్నా

- 45 ఏళ్లుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను
- కాంగ్రెస్‌తోనే తెలంగాణకు న్యాయం
- సీఎం రేవంత్ రెడ్డి పనితీరు ప్రశంసనీయం
- ఆరు పథకాల అమలుతో ప్రజలకు ఎంతో న్యాయం
- మల్కాజ్ గిరి సీటు కేటాయిస్తే గెలిచి చూపిస్తా
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు
- డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



సోమాజిగూడ, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే ఎంపీగా పోటీ చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాను. నేను రాజకీయ అరంగేట్రం చేసిన తొలి నాళ్లలోనే దివంగత భారత ప్రధాని ఇందిరా గాంధీని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించడంలో భాగంగా ఎన్.ఎస్.యు.ఐ నాయకునిగా విశేషంగా కృషి చేశానని తెలిపారు. తాను ఎన్. ఎస్.యు.ఐ విద్యార్థి నాయకునిగా ప్రారంభమైన నా రాజకీయ జీవితం యువజన కాంగ్రెస్ లో పలు పదవులు నిర్వహిస్తూ క్రమశిక్షణ గల నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేశానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, 2004 ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పరిశీల కులుగా, 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (పిసిసి) సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. కాంట్రాక్ట్ రంగంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవై అన్నట్లు నా సొంత నిధులతో గత 30 ఏళ్లకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాన్ని పిలువునిచ్చినా చురుకుగా పాల్గొంటూ నా వంతు బాధ్యతగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశాను. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశానని, తాను కరుడుగట్టిన కాంగ్రెస్ వాడినని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాపై కక్షగట్టి అధికారాన్ని ఉపయోగించుకొని మా సొంత స్థలంను వివాదాస్పదంగా మార్చి నాపై తప్పుడు కేసులు పెట్టి రకరకాల ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. అంతేగాక టిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎదిరించేందుకు రైతుల పక్షాన పోరాటం చేశాను. బీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వం పై న్యాయస్థానాలను నమ్ముకొని న్యాయ పోరాటం చేస్తున్నాను. ఇప్పటికైనా న్యాయస్థానాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. న్యాయం నా వైపే ఉందని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు ఇతర ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని నేను విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందిని, తెలంగాణ ఇచ్చిన పార్టీగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంక్షేమ రంగంలో ముందుకు దూసుకెళ్తుందన్నారు. 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలయ్యాయి. మరికొద్ది రోజుల్లో 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, గ్యాస్ సబ్సిడీతో 500 కే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేయాల్సినటువంటి కార్యక్రమంలో భాగంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతిష్టాత్మక అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి నియోజకవర్గం కూడా గెలవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అయితే పార్టీ అధిష్టానం నాకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## సింగరేణి కాలనీలో మినీ పోలీస్ స్టేషన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సింగరేణి కాలనీలో త్వరలో మినీ పోలీస్ స్టేషన్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సౌత్ ఈస్ట్ జోన్ కమిషనర్ డి.జానకి చెప్పారు.సింగరేణి కాలనీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగిల్లా రమేష్ మంగళవారం సౌత్ ఈజ్ జోన్ కమిషనర్ డి.జానకి కి సింగరేణి కాలనీలో చెబుత్ర కార్యక్రమం పోలీస్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి కాలనీలో రోజురోజుకీ గంజాయి మరియు రాత్ర వేళలో మద్యం అమ్మకాలు ఎక్కువ అవుతున్నాయని అటుగా ప్రయాణించి వాహనదారులకు స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలకు తీవ్రంగా ఇబ్బంది అవుతున్నాయని సౌత్ ఈస్ట్ జోన్ కమిషనర్ జానకి కి వినతి పత్రం ఇవ్వగా జానకి మేడం సానుకూలంగా స్పందించి త్వరలోనే సింగరేణి కాలనీలో చెబుత్ర కార్యక్రమాన్ని అలాగే మినీ పోలీస్ స్టేషన్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు టి.డేవిడ్,ప్రధాన కార్యదర్శి శ్రీను,డి. రమేష్, పి,నర్సింగ్ రావు మరియు సింగరేణి కాలనీ కాలనీ వాసులు పాల్గొన్నారు...

## అదానీ వర్సిటీ, వీజాయిస్ట్ అవగాహన ఒప్పందం

### - భారతీయ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులే లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 2024: భారతీయ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులే లక్ష్యంగా అదానీ విశ్వవిద్యాలయం, వీజాయిస్ట్ ఇన్నోవేషన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఎంవోయూపై అదానీ యూనివర్సిటీ ప్రొవోస్ట్ ప్రొఫెసర్ రవి పీ సింగ్,వీజాయిస్ట్ ఇన్నోవేషన్ పార్కుకు చెందిన డాక్టర్ టాసోస్ వాసిలియాడిస్ హైదరాబాదులో సోమవారం సంతకాలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన వారీమన్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, జాయిస్ట్ ఇన్నోవేషన్ పార్క్ (గ్రీస్) జాయింట్ వెంచర్ ఇది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ విద్యా వ్యవస్థను యూరోపియన్ విద్యా వ్యవస్థ తరహాలో రూపొందించడానికి వీలు కల్పిస్తుంది.

# స్వరం ఒక వరం..వర్క్ షాప్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వరాన్ని సమయానుకూలంగా, స్వర స్థాయిలను సందర్భానుసారంగా ఉపయోగించగలిగినప్పుడు మాత్రమే మనదైన రంగం లో ఒక గుర్తింపు అనేది సాధ్యపడుతుంది.ఏ రంగంలో ఉన్నా, చేసే వృత్తి ఏదైనా మీ స్వరమే మీకు బలంఅంటూ..మీ వాయిస్ కల్చర్ ని తెలిపే వేదికే వాయిస్ స్పీచ్ వర్క్ షాప్. సురభి కళాక్షేత్రమ్ నిర్వహణలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ సీజన్- 6 ఈ రోజు పంజాగుట్టాలోని యశోదహాస్పిటల్ దగ్గర గల దుర్గ అపార్ట్మెంట్స్ లో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కవయిత్రి,రచయిత్రి, ఆల్ ఇండియా రేడియో సీనియర్ అనౌన్సర్ శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి గారు మాట్లాడుతూ... వ్యక్తిత్వానికి అస్థిత్వానికి మధ్య వారధి మాట, .ఒక వ్యక్తి విజయాన్ని నిర్ణయించేది వారి మాటతీరే అలాంటి మాటల్ని వ్యక్తిగత జీవితం లో , వృత్తిగత జీవితం లో మదింపు చేసుకుని, కుదించి, భావవ్యక్తీకరణ చేయాలని అన్నారు. మాటల్లో నటనా వైదుష్యాన్ని చూపించడం చాలా గొప్ప విషయం అన్నారు.మీరంతా ఈ వర్క్ షాప్ ని సద్వినియోగ పరచుకుని గొప్ప స్వర గళాకారులు కావాలని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వాయిస్ స్పీచ్ వర్కుషాప్ డైరెక్టర్ డాక్టర్ సురభి రమేష్ గారు మాట్లాడుతూ వాయిస్ ఇండస్ట్రీ లో ఉన్న అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఔత్సాహికులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్ది, ధీటైన కళాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే ఈ వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ ఉద్దేశ్యమని తెలిపారు.తన ఈ ప్రయత్నానికి తోడ్పాటు అందించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో అతిథి డా సాయి ఆచార్య , లైఫ్ మేనేజ్మెంట్ కోచ్ మాట్లాడుతూ..మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడానికి ఈ వర్క్ షాప్ ఒక కాంతి కిరణంలా ఉపయోగపడుతుంది అన్నారు. ఇలాంటి శిక్షణా తరగతులు ప్రొఫెషనల్ గానే కాకుండా వ్యక్తిగత జీవితానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు.వాయిస్ స్పీచ్ వర్కుషాప్ 5వ బ్యాచ్ విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా సర్టిఫికెట్ ప్రదానోత్సవం జరిగింది.ముఖ్యఅతిథులతో పాటు స్వాతి బొలిశెట్టి( ) జర్నలిస్ట్ శాంతి ఇషాన్(రచయిత) వాయిస్ స్పీచ్ వరాప్ టీం సభ్యులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 26 వ తేదీ నుండి ప్రారంభమైన వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ సీజన్ -6 శిక్షణా తరగతులు 30 రోజుల పాటు కొనసాగుతాయి.వాయిస్ ఇండస్ట్రీలో ఉజ్వలమైన కెరీర్ కి బాటలు పరుచుకోవాలనుకుంటున్న ఎంతో మంది ఓత్సాహికులు ఈ వర్క్ షాప్ లో పాల్గొంటున్నారు. ట్రెయినింగ్ లో భాగంగా స్టోరీ టెల్లింగ్, పబ్లిక్ స్పీకింగ్, స్టేజ్ యాంకరింగ్, రేడియో, టీవీ ప్రజెంటేషన్, పాడ్ కాస్టింగ్, న్యూస్ రీడింగ్, డబ్బింగ్ వంటి వివిధ అంశాల్లో ఆయా రంగాలకు చెందిన నిపుణులు శిక్షణనిస్తారు. వాయిస్ వార్మప్ ఎక్సర్ సైజెస్ మొదలుకొని బ్రీతింగ్ టెక్నిక్స్, వోకల్ ఎక్సర్ సైజెస్, మాడ్యులేషన్, ప్రొనౌన్సియేషన్, డిక్షన్ వంటి అంశాల్లో చక్కటి తర్ఫీదునిస్తారు.

## ఝగాడియా సైట్‌లో రెనోడివ్ ఉత్పత్తి ప్లాంట్ విస్తరణను పూర్తి చేసిన లానెక్సెస్ ఇండియా



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లానెక్సెస్ ఫిబ్రవరి 1, 2024న ఝగాడియాలో తన రెనోడివ్ ప్రొడక్షన్ లైన్ విస్తరణను విజయవంతంగా పూర్తి చేసి, అమలులోకి తెచ్చింది. ఈ కొత్త కేంద్రంతో, కంపెనీ యొక్క రైన్ కెమీ బిజి నెస్ యూనిట్ తన ఉత్పత్తి సామర్థ్యాలని గణనీయంగా పెంచింది. భారత ఉపఖండం మరియు ఆసియా టైర్ మరియు రబ్బరు వస్తువుల మార్కెట్లలో పెరుగుతున్న డి మాండ్ ను ఇది తీర్చగలుగతుంది.కొత్త ఉత్పత్తి లైన్ అత్యాధునిక పరికరాలు, సాంకేతికతను కలిగి ఉంది. అధిక నాణ్య త సాంకేతికత టైర్ విడుదల ఏజెంట్లను మరింత సమర్ధవంతంగా ఉత్పత్తి చేయడానికి ఇది లానెక్సెస్ కు వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా లానెక్సెస్ సీఈఓ, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ ఛైర్మన్ మథియాస్ జాచెర్ట్ మాట్లాడుతూ భారతదేశం మాకు ఒక ముఖ్యమైన ప్రాంతం. ఈ వ్యూహాత్మక మైలు రాయి ఈ ప్రాంతంలో మా విలువైన కస్టమర్ల పెరుగుతున్న డిమాండ్లను తీర్చడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త కేంద్రం మా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొం దించడమే కాకుండా భారతీయ మార్కెట్ అపారమైన సామర్థ్యంపై మా విశ్వాసాన్ని కూడా ప్రదర్శిస్తుంది అని అన్నారు.రీన్ కెమీ బిజినెస్ యూనిట్ గ్లోబల్ హెడ్ డా. జెన్స్ హెంద్రిక్ ఫిషర్ మాట్లాడుతూ, ఝగాడియా సైట్లో మా రెనోడివ్ ఉత్పత్తి శ్రేణి విస్తరణ లానెక్సెస్ ఇండియాకి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది రబ్బరు పరిశ్రమకు నమ్మకమైన భాగ స్వామిగా మా స్థానాన్ని బలోపేతం చేస్తుంది మరియు వినూత్నత, సుస్థిరత్వం పట్ల మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. కృషి, నిబద్ధతకు గాను జట్టుకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# ఇండ్ల స్థలాల పంపిణీ కోసం అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి వినతి

## తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి జి. సూర్యకళ తదితరుల ఆధ్వర్యంలో ప్రతినిధి బృఎందం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఇళ్ల స్థలాల కేటాయింవు విషయమై విన్నవించగా, సమగ్ర వివరాల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను ఆదేశి ంచారని గుర్తు చేశారు. దీని దృాఎష్ట్యా జిల్లా కలెక్టరే ట్ లో అదనవు కలెక్టర్ భూపాల్ రెడ్డిని కలిసి నివేదిక ను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు చెప్పా రు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపా రు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు, పెన్షనర్లకు నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృాఎక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అధికారులు నివేదిక సమర్పించిన తర్వాత మరోసారి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కే.యాదగిరి, ఝాన్సీ రాణి, డి.పవన్ కుమార్, ఝాన్సీ రాణి, అబ్దుల్ సాదిక్, కే. లక్ష్మణ్ రావు, ఎం . స్వర్ణకుమారి, కే.జయసెనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ రిపోర్టర్లను అరికట్టేందుకు రవీంద్రభారతి యాజమాన్యం మార్గదర్శకాలు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ఫేక్రిపోర్టర్లను అరికట్టేందుకు రవీంద్రభారతి యాజమాన్యం సెక్రటరీ పేరున ప్రత్యేకమైన మార్గదర్శకాలను రూపొందించి రవీంద్రభారతి ప్రధాన ద్వారాల వద్ద ప్రకటనగా ఏర్పాటుచేసింది. సాంస్కృతిక,సాహిత్యకార్యక్రమాలకు ఆహ్వానంపత్రికలు ఉన్నవిలేకరులకు మాత్రమే ప్రవేశం కల్పించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే సంస్థలు,వ్యక్తులు, కళాకారులు నిర్వాహకులకు యూట్యూబ్ ఛానల్ ముసుగులో కొందరు ఇబ్బందులకు గురుచేస్తున్నారనే విషయం యాజమాన్యం దృష్టికి వ చ్చిందని, కార్యక్రమ నిర్వాహకులు ఇబ్బందులు కలగజేసే విలేకరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట ర్వ్యూలు, బైట్లు ఇచ్చేటప్పుడు ఆయా ఛానల్,విలే కరుల విశ్వనీయత పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను స్టేజీపైకి,వె నుకకు రాకుండా కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రముఖ పత్రికలు, ఛానల్స్ వారికే ప్రవేశం కల్పించాలి,లేనిచే తదనంతర పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించదని తెలిపారు. కళాసంస్థలు,కళాకారులు తమ విలువైన వస్తువులు పట్లజాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రవీంద్రభారతి యాజమాన్యం సూచిస్తుంది. మరి కార్యక్రమ నిర్వాహకులు ఈ మార్గదర్శకాలను పాటిస్తే బావుంటుంది.



# రిటైర్మెంట్ అయ్యాక సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్న బడాబాబులు...!

## నగరంలో కొనసాగుతున్న విభిన్న జీవనశైలి..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : నగరంలోప్రముఖ సంస్థల్లో పనిచేసి రిటైర్మెంట్ అయిన బడాబాబులు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్నారు. కొందరు రాజకీయ నాయకులుగా,ఉద్యమకారులుగా ,మరికొందరు సాహితీ,కళాసంస్థలనిర్వాహకులుగా,రచయితలు,కవులు,గాయనీ గాయకులుగా మారుతున్నారు. కులసంఘా లను,స్వచ్ఛంధసంస్థలను ఎన్జీవోలను ప్రారంభిస్తున్నారు. ప్రైవేట్ రంగసంస్థలకు బోర్డుసభ్యులుగామారి సెకండ్ ఇన్సింగ్స్లోనూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. రిటైర్మెంట్ అయ్యే సమయానికి ఏబాదరా బందీ లేక బాధ్యతలు పూర్తి అయి కుటుంబంలో తమపిల్లలూ మంచి ఉద్యోగాల్లోనో,విదేశాల్లోనో సెటిట్ అయిపోయి ఉంటారు. మరి ఇంక చేసేదేమి ఉంటుంది? సెకండ్ ఇన్సింగ్స్లో తమకు ఇష్టమైన అభిరుచిలో పరుగులు పెడుతున్నారు. మంచిమార్గంలోనే గాక తమనుతాము మోసం చేసుకుంటూ చెడు మార్గాన కూడా పోతున్న ధోరణులు కన్పిస్తున్నాయి. మా డబ్బు మా ఇష్టమనే ధోరణి కొందరిలోప్రబలుతుంది. బిజినెస్లు, రియల్ ఎస్టేట్, మనీ రొటేషన్ చేసుకోవడం ..ఇలా సాగుతుంది సెకండ్ ఇన్నింగ్స్.. నగరజీవనంలో ఇదో కొత్తకోణం...మరి ఈ సెకండ్ ఇన్నింగ్స్ ప్రజలకు మేలుచేసేదిగా ,మానవసంబంధాల మెరుగుకోసం కదిలితే సమాజమూ బాగుపడుతుందనడంలో సందేహం లేదు.

# శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





గాజులరామారం మేజర్ న్యూస్ : శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 125-గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి గణపతి సహిత నవగ్రహ దేవాలయాన్ని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సందర్శించి వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరాంజనేయ స్వామి దర్శనంతో కార్యసిద్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ ఛైర్మన్ వేణు యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బెగ్, సూరారం డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సలహాదారులు అంజన్ గౌడ్, ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ ఛైర్మన్ వుల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి వీరేష్, సాయి చరణ్, వీరన్న, మూసాఖాన్, నారాయణ, అరుణ్, నవీన్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు భరోసా

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గత నెల జనవరి 29వ తేదీన గాంధినగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీలోఅధికారులు అక్రమంగా కూల్చిన 20 పేద దళిత ఇళ్ళ కుటుంబాలు, న్యాయం కోసం 29 రోజులుగా చేస్తున్న నిరసన దీక్ష కు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఛైర్మెన్, ప్రొఫెసర్ ఎం.కోదండరాం సంఘీభావం తెలిపారు.పేద దళిత కుటుంబాలకు జరిగిన,ఆస్తి నష్టం మరియు అన్యాయానికి న్యాయం జరిగే విధంగా సమస్యపై వెంటనే హైదరాబాద్ డిస్టిక్ట్ కలెక్టర్ తో సమీక్షించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం తో పాటు వునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.నర్సయ్య,మెరుగు శ్రీనివాస్ యాదవ్ ముషీరాబాద్ కన్వినిర్, జి.రవీందర్ యాదవ్ గాంధి నగర్ డివిజన్ కన్వీనర్,అజయ్ గౌడ్ కవాడి గూడ డివిజన్ కన్వీనర్,ఎస్.వెంకటయ్య ముషీరాబాద్ సెల్ కన్వీనర్ నిరసన దీక్ష కు మద్దతు పలికారు




మంతెనకు 'అతిథి' సత్కారంః తెలంగాణ పోయిట్రీ ఫోరం వ్యవస్థాపక ఛైర్మెన్ మంతెన దామోదరాచారిని రవీంద్రభారతిలో 'అతిథి' సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనువాదకుడు,ఆంగ్లసాహిత్యపండితుడు మంతెన సాహిత్య కృషిగొప్పదని స్పీకర్ అభినందించారు.

# 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రతిపాదించిన 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మంగళవారం ఆమోదించడం జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా మొహమ్మద్ లాయక్, వైస్ ప్రెసిడెంట్లుగా రహీం ఖాన్, మోయిన్, మున్నా, అంజద్, రెహానా బేగం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా షేక్ కలీం, జి.కిష్టా రెడ్డి, బి.అనిల్ రెడ్డి, ఎండి. అమీర్ అలీ, జనరల్ సెక్రటరీలుగా షేక్ అహ్మద్, డి.శ్రీనివాస రావు, జి.శ్రీలత జాయింట్ సెక్రెటరీలుగా ఎస్కె. అహ్మద్, కె. వెంకటేష్, సిహెచ్.వంశీ, అసిఫ్, అజర్, సెక్రటరీలుగా అసిఫ్ మౌలానా, జాఫర్, వహీద్, లక్ష్మి ట్రెజరర్ విజయ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గురు ప్రసాద్, శ్యామ్, సంగ్రామ్, బేబీ, భరత్, మహమ్మద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలని ప్రతి ఒక్కరికి తెలియజేసి రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు.

# డీసీ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సాయిరెడ్డి నగర్ కాలనీ వాసులు



మేజర్ న్యూస్ ఆల్వాల్ : ఇటీవల నూతనంగా ఎన్నికైన సాయిరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియే షన్ సభ్యులు మంగళ వారం అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీని, శాలువతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా తమ కాలనీ లో నెలకొన్న పలు సమ స్యలను ఆయన దృాఎష్టికి తీసుకు వచ్చారు. మౌలిక వసతులు కల్పించాలని ఆయనను అభ్యర్థించా రు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యను పరిష్కారించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దిలీప్, కాలనీ వాసులు సహదేవుడు, విజయ్ ప్రతాపరెడ్డి, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశానికి న్యాయం రాష్ట్రానికి మరింత అభివృద్ధి

**● ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడు మోడీ ● ప్రధాని పరిపాలన అధ్యక్షతతో పెరిగిన దేశ ప్రతిష్ట ● నీతి నిజాయితీ రాజకీయాలకు ప్రతిబింబం బిజెపి ● స్వార్ధ రాజకీయాలకు నిలయం కాంగ్రెస్, బీఆర్ఎస్ ● రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని ముందు వరుసలో ఉంటుంది బిజెపి ● మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి**



హైదరాబాద్, మేజర్ న్యూస్: బిజెపితోనే దేశం మరింత అభివృాఎద్ధి చెందుతుందని, ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ పరిపాలన అధ్యక్షత దేశ ప్రతిష్ట ప్రపంచంలోనే ఇనుమడింప చేసిందని తెలిపారు. గత పది ఏళ్లలో దేశ అభివృాఎద్ధి నీ పరిగణలోకి తీసుకుంటే దేశవ్యాప్తంగా అభివృాఎద్ధి పనులతో పాటు రాష్ట్రంలో కూడా ఎన్నో లక్షల కోట్ల అభివృాఎద్ధి జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా అనేక రైళ్ల గమ్యస్థానాలను పొడిగించడమే కాకుండా, వందేభారత్, అమృాఎత్ భారత్ వంటి ఆధునిక కాలవు రైళ్లను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. రైళ్లు, రైల్వే లైన్ల విస్తరణ మీద మాత్రమే కాకుండా రైల్వేస్టేషన్లను ఆధునీకరించి, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను కల్పించాలని మోదీ ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. అందులో భాగంగా అమృాఎత్ భారత్ స్టేషన్ల పేరిట నూతన పథకాన్ని ప్రారంభించిన భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ఉన్న అనేక రైల్వేస్టేషన్లను ఆధునీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. తెలంగాణలో కూడా 40 రైల్వేస్టేషన్లను అమృాఎత్ భారత్ స్టేషన్లుగా అభివృాఎద్ధి చేయాలని భావించిన రైల్వేశాఖ మొత్తం రూ. 2,245 కోట్ల నిధులను కేటాయించింది. ఈ 40 అమృాఎత్ భారత్ రైల్వేస్టేషన్లకు గాను, గత ఆగస్టు నెలలో 21 అమృాఎత్ భారత్ స్టేషన్లలో రూ. 894 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అభివృాఎద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పుడు మరో 15 అమృాఎత్ భారత్ స్టేషన్లలో రూ. 230 కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న పలు అభివృాఎద్ధి పనులకు ఈ నెల 26 న ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు శంకుస్థాపన చేయనున్నారు.

## బడిపిల్లల కవితలు : లేత చిగురులు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : తెలంగాణ బడిపిల్లల హరిత కవితలు : లేతచిగురులు .బండారు జయశ్రీ సంపాదకత్వం వహించారు.వీరు ఇన్నర్వీల్ సంస్థ అధ్యక్షురాలు.ఒక మొక్కనాటడమే గాక ఒక కవితను ఈ పుస్తకానికి విద్యార్థులు పంపడం ఓ సాహసం.ఈ పుస్తకంలో బాలలు రాసిన స5 8 పర్యావరణ స్పృహతో రాసిన కవితలు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల బాలలు రాసిన కవితలు ఇవి. శ్రీపాదనక్షత్రిక రాసిన కవితలో –మీ కలల కల్లోలాలకై నన్ను చిదిమేయకుండా నా కలల ప్రపంచానికై నన్ను చిగురింపచేయండి అంటుంది.(పే21).వదిలేయ్ ప్లాస్టిక్ ముందుగా,ప్రత్యామ్నాయం ఉందిగా(పే31,యం.లక్ష్మీసహస్ర)/హరిత హారం మన అందరికి బంగారు హారం(బి.రవళి.పే39)/ఆనందంసుఖం ఏం చేస్తున్నారు?. .పచ్చదనంతోపర్యావరణం స్వర్గం చేస్తున్నాము(పే50,వాసరవేణి శ్రీవివేక్) ఈ కవిత వినూత్నంగా ఉంది./చెట్లమీద చిలుకల వలెపచ్చని బతుకు బతుకుదాం(పే61, లక్ష్మీవైష్ణవి)/ప్రకృతిని కాపాడుదాం..రేపటి తరానికి అందిద్దాం(పే79, ఆలేటిసూర్యతేజ)..ఇదిబాలలు రాసిన కవిత్వం..మధురంగా ఉందికదూ..!!

## కళ్యాణ లక్ష్మి-షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్: కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ మంగళవారం గోల్కొండ మండలంకు చెందిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను దార్సులామ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 79 షాదీముబారక్,కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ మహ్మద్ యూనస్,మండల సిబ్బంది,మజ్లీస్ పార్టీ కార్పొరేటర్లు ,పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృాఎతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. దర్యాప్తు అధికారి మహేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జున సర్కిల్ లో అర్ధరాత్రి సమయం లో ఫుట్ పాత్ పై గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో పడి వున్నడని సమచారం మేరకు వెంటనే అక్కడకు వెళ్లి న పోలీసులు వెంటనే అత్యవసర వైద్య పరీక్షల నిమత్తం పడి వున్న వ్యక్తి నీ గాంధీ ఆసుపత్రి కి తరలించారు.కాగా ఆ వ్యక్తి అప్పటికే మృాఎతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు అని మహేష్ కుమార్ తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఏ విధంగా చనిపోయాడు అన్న విషయం పై పూర్తి వివరాలు పోస్ట్ మార్టం నివేదిక అందిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తుందని పేర్కొన్నారు.కాగా చనిపోయిన వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిస్తే 95505 95309 నంబర్ కి ఫోన్ చేసి కానీ నేరుగా కానీ వివరాలు తెలియజయగలరు అని ఎస్ఐ మహేష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ పరీక్షలకు 'నిమిషం' నిబంధన వద్దు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : టెన్త్ తరువాత ఇంటర్ పరీక్షలు విద్యార్థులకు కీలకం. నిమిషం దాటితే పరీక్షకు అనుమతించమని ఇంటర్ బోర్డుప్రకటించడం దారుణమని పేరెంట్స్ వాపోతున్నారు. ఇది విద్యార్థులపై ఒత్తిడి పెంచుతుందన్నారు.ఇక నగరంలో ఐతే ట్రాఫిక్ తో పాటు పలు సమస్యలు విద్యార్థుల కాళ్ళకు బ్రేకులు వేసే సందర్భాలు ఎక్కువ ఉంటాయని, ఎంతో శ్రద్ధతో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం నిబంధన ఎత్తివేసి వారి ఒత్తిడిని దూరంచేయాలని ఇంటర్ బోర్డుకు పేరెంట్స్ సూచిస్తున్నారు.

## వాసవి వేల్ఫేర్ అసోసియేషన్ మణికొండ వారిచే అల్పాహార పంపిణీ

మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): మణికొండ మున్సిపల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ సమయానంతరం సాయంత్రపు అదనపు తరగతులకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం మిఠాయి, కారప్పూస అల్పాహారంగా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ వారి తరపున అధ్యక్షులు వీ. యాదగిరి (గోల్డెన్ ఓరియల్ అపార్ట్మెంట్ నివాసి) రామలింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర ంజన్ సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్పాహార వ్యవస్థ చూస్తున్న వీ ఆర్ ఫర్ యు సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, కోశాధ్యక్షుడు దిలీప్ కక్కడ్, సభ్యులు రాజశేఖర్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

## ఇంజినీర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

**వార్డ్ నెంబర్ 3 పైగా ప్యాలెస్ కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు - పట్టించుకుని బోర్డు ఇంజనీర్లు జిప్లస్ 2 పర్మిషన్ తీసుకొని జిప్లస్ 4 నిర్మాణాలు**



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; చూసి చూడనట్టుగా అధికారుల నిర్లక్ష్యం చూపిస్తున్నారని స్థానిక ప్రజలు, ఆరోపిస్తున్నారు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేద్దామని అధికారులకు ఫోన్ చేస్తే కూడా ఏ విధమైన సమాధానం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు బిల్డింగ్ యాజమానికి నిలదీస్తే ఎవరెవరికి ఏం చేయాలో మేము చేసిన మని అధికారులకు ఆర్థిక సహాయం చేసిన మని ఎవరు కూడా మా బిల్డింగ్ పైన ఏదేమైనా చర్యలు కూడా తీసుకోరు అని మీరు మీ పని చేయండి అని భవన నిర్మాణదారుడు దురుసు సమాధానం ఇకనైనా సీఈఓ మధుకర్ నాయక్ దీనిపై దృాఎష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## దోమల భారి నుండి ప్రజలను కాపాడాలి

మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): దోమల భారి నుండి ప్రజలను కాపాడాలని కౌన్సిలర్ పద్మారావు అన్నారు. మణికొండ మున్సిపల్లోని ఇరిగేషన్ మరియు సిఏడి అధికారులకు 7వ వార్డు కౌన్సిలర్ పద్మారావు ఇబ్రహింబాగ్ లేక్ సర్వే నెంబర్ 44లో క్లీన్ చేయించాలని దీని వలన దోమల బెడద ఎక్కువగా ఉందని, దీనిని పరిశుభ్రం చేసి డెంగ్యూ, మలే రియా భారిన పడకుండా కాలనీవాసులకు ర క్షణ కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ మరియు సిఏడి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## డి.సి.పి. రావుల గిరిధర్ను సత్కరించిన బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్: డి.సి.పి. రావుల గిరిధర్ను మంగళవారం రాంకోఠిలోని సుల్తాన్బజార్ డివిజన్ ఏ.సి.పి. కార్యాలయంలో బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు బృందంకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, భగవద్గీతను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా,ఎం. మనోజ్, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బడగూడలో రెండు ఇళ్లలో చోరీ



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): రెండు ఇళ్లలో చోరీ ఘటన మండల పరిధిలోని దెబ్బడగూడలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన సురసాని కమలమ్మ వేరే గ్రామానికి వెళ్ళగా దొంగలు చోరీకి పాల్పడి ఇంట్లోని రూ.40 వేల రూపాయల నగదు,తులం బంగారం ఎత్తుకెళ్లారు. అలాగే, గ్రామానికి చెందిన కళ్లెం లక్ష్మమ్మ వేరే గ్రామానికి వెళ్లగా ఇంట్లో దొంగలు పడి 10 తులాల వెండి పట్టా గొలుసులు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం ఇళ్లకు తాళాలు తీసి ఉండడంతో చుట్టుపక్కల వారు గమనించి సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ మక్బుల్ జానీ తెలిపారు.